
# ఇదే ధర్మమా?



గంటి భానుమతి

**'బాబూ, శంకరం,**

మీ నాన్నగారు నీమీద బెంగతో మరణించినారు. కర్మకాండలు కాశీలో జరుపుటకు నిశ్చయించినాము. నీవు ఎక్కడున్నా ఈ దిగువ యిచ్చిన అడ్రసుకు ఎనిమిదో తారీఖునాటికల్లా రాగలవు. డబ్బు గురించి దిగులు పడకు. పరిస్థితి అంతా సద్దుకుంది. ఇక్కడ నిన్ను ఎవరూ ఏమీ అనరు.

ఇట్లు

నీ తల్లి, మేనమామలు నీ భార్య, పిల్లలు చెల్లెళ్ళు, తమ్ముళ్ళు.'

అన్ని పేపర్లలో ఫొటోతోసహా వేయించి, మావఁగారు పోయిన నాలుగోరోజున అస్థికలు తీసుకుని అనులాపురంనుంచి రాజమండ్రి వచ్చి, అక్కణ్ణించి విజయవాడ, అక్కడ కాశీ వెళ్ళే రైలెక్కాము.

'నేను కాశీ ఎలాగూ చూళ్ళేదు. కనీసం నా బూడిదైనా గంగలో కలపండి' అని పోయేముందు మావఁగారు అన్నారు.

'అలా అవుతే... కాశీ వెళ్ళాల్సిందే లేకపోతే ఆయన ఆత్మ క్షోభిస్తుంది.'

"డబ్బుకోసం చూడకండి. ఆ మడిసి ఉన్నన్నాళ్ళు కాశీ వెళ్ళాలని ... ఊ ... ఏక... కొట్టుకుపోయారు. వెళ్ళాల్సిందే. శంకరం వస్తే వాడి ధర్మం వాడు నిర్వర్తిస్తాడు. లేదా! భాస్కరం ఉన్నాడాయె! ఎలాగు ఒడుగు కూడా అయిందాయె!"

"ఇంతకీ శంకరం ఉన్నాడంటారా! పేకాట్లో డబ్బు పోగొట్టుకున్నాడా! అంతె. మరిటు రాందే! అట్నించి అటే పారిపోయాడు. నాల్గు నెల్లయింది."

"ఉన్నాడుట. మా పాలేరు సూరిగాడికి ఆ మధ్య అప్పనపిల్లిలో, వెంకన్న బాబు గుళ్ళో కనపడ్డార్ట. సూరిగా ఉన్నట్టు కూడా, 'బాబూ, మీ నాన్నగారి వొంట్లో బాగోలేదండి మీ రొచ్చేండని' 'నూ పద, నే వెనకాలే వొస్తా' నన్నాట్ట."

"వొచ్చాడు!"

"ఏడీ, రాందే!"

"చదువా, దిబ్బా! వెధవది నోరిప్పితే ఈ కోనసీమ తెలుగుతప్ప మరో భాషయినా రాదాయే. ఇక్కడే ఏ లంకల్లోనో ఉండి ఉంటాడు. మరో నెలయితే అన్ని రోగాలు కుదుర్తాయి అయ్యగార్కి. ఆ పళంగా యింటి కొచ్చేడూ."

"ఓ భాద్దెతా! ఏఁవన్నానా! వాడికేం? చేసినా చెందినా దీంది. పాపం. నాలుక లేదు నోట్లో, నడుం ఎత్తకుండా ఎంత పనయినా చేసేస్తుంది. ఏమిటో దేవుడు మంచివాళ్ళకే పరీక్షలు పెడ్తాడు."

అందరి మాటల మధ్యా కాశీకి ప్రయాణం కట్టాం మేమంతా.

కలలు కనడానికే పనికొస్తాయి. నిజం కావడానిక్కాదు అని శంకరంతో పెళ్ళయ్యాకా తెలిసింది.

స్త్రీ స్వాతంత్ర్యం పెళ్ళివరకే ఎందుకుంటోంది? ఆ తర్వాత ఆ స్వాతంత్ర్యం కొబ్బరికాయల అటక ఎందుకెక్కుతోంది? అన్న విషయం మీద ఓ పోటీలో పాల్గొని నా వాక్ స్వాతంత్ర్యానికి ఓ గుర్తింపు తెచ్చుకుని ప్రైజు తెచ్చుకున్నాను. కానీ, ఆ స్వాతంత్ర్యం అంతవరకే. పోటీలు వేరు జీవితం వేరు. థియరీ ఎంతబాగా వచ్చినా ప్రాక్టికల్స్‌లో ఓడిపోతున్నాను.

సినిమాలు చూసి, పుస్తకాలు చదివి, పెళ్ళి గురించి, మొగుడిగురించి ఎన్నో ఊహించుకున్నాను. ఊహలు వాస్తవాలు కావడం నాలాటి బీదవాళ్ళకి అందని

వళ్ళే. తల్లి ఎప్పుడో పోయింది. తండ్రి అన్నయ్యల చదువులు అక్కల పెళ్ళిళ్ళు చేసే వ్వటి ఉన్న ఇల్లు తప్ప, కొబ్బరి, ఊడ్పు పోయాయి. అక్కడా ఇక్కడా దింపులు తీయించడం, పద్దులు రాయడం ఇలాటివి చేస్తూ కాలం వెళ్ళబుచ్చేస్తున్నారు. అలా వెళ్ళిపోతున్న జీవితంలో నా తండ్రి హఠాన్మరణం నేనూహించలేదు. పెద్ద దెబ్బ.

నాన్నగారు పోయిన రోజున ... కాకినాడలో ఉన్న పెద్దన్నయ్య, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరన్నయ్యలు, యలమంచిల్లో ఉన్న పెద్దక్క, బండార్లంకలో ఉన్న చిన్నక్క వచ్చారు.

నా ప్రమేయం లేకుండా, నా ఎదురుగానే అందరూ కలిసి ఎలాగైనా నా పెళ్ళి చేసెయ్యాలని నిశ్చయించేశారు.

"డబ్బు లేదు, కానీ, పెళ్ళి చెయ్యాలి. నాన్నగారుంటే అది వేరే విషయం. ఆయనే ఏవో తంటాలు పడేవారు. ఎలాగా!" వేళ్ళని పెదాలకానించుకుని ఊపుతు అన్నాడు.

"నాకు పెళ్ళి వద్దు. నేను పెళ్ళి చేసుకోను. నాలుగునెల్లుపోతే రెండో సంవత్సరం అయిపోతుంది. ఆ తర్వాత ఒక్క ఏడాదేగా! నా బి.కాం. అయిపోతుంది. నేనుద్యోగం చేసి ..."

"డబ్బు సంపాయించేసి .. ఊళ్ళు ఏలేసి ..." వ్యంగ్యంగా అంది రెండో అక్క.

"నువ్వూరుకో" అంటూ అక్కని కసిరి నా వైపుకి తిరిగాడు. "సరే. చదువుకుంటానంటున్నావ్! ఎక్కడుంటావేంటీ అన్నాళ్ళు?" ఊహించని ఈ ప్రశ్నకు సమాధానం వెతుక్కోడానికి చాలాసేపే పట్టింది.

"మీ ఎవరి యింట్లోనైనా ... " మెల్లగా అన్నాను. అందరూ నిశ్శబ్దంగా నాకేసి చూస్తూండిపోయారు. ఏమి అనకూడని మాటన్నానా!

"చూడు, మధు! నీమీద మాకేం కోపం లేదు. కానీ, మనలాటి దిగువ మధ్యతరగతి జీవితాలు డబ్బుతో ముడేసుకుని ఉంటాయి. మా బొటాబొటి జీవితాల్లోకి ఇంకో మనిషి ఉండటం అన్నది మొయ్యలేని బరువు. నీ తోడబుట్టినవాళ్ళు చెడ్డవాళ్ళని అనుకోకు. పరిస్థితి అలాఉంది. నువ్వు అర్థం చేసుకోవాల్సిందే."

పెద్దక్కయ్య కలగ చేసుకుంది.

"ఇహ దాన్తో మాట్లాడి లాభంలేదు. సాయంత్రం కుంటి కానన్న మేష్టార్ని అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నాను. ఈ పక్క పేరి వాళ్ళకి చుట్టం గోత్రం కలిసింది. మూలా వాళ్ళు. పిల్లాడిపేరు శంకరం. ఇరవయి రెండేళ్ళుట. పెద్దగా చదువుకోలేదు. బద్రిరాజుగారి కొబ్బరికాయలకొట్లో పద్దులు రాస్తాడుట. దింపులు తీయిస్తూంటాడుట. ఇతనే పెద్ద కొడుకుట. ఈ పిల్లాడి తర్వాత మరో నలుగురున్నారుట. తండ్రి సోవైలుగారు. పౌరోహిత్యమట. పెద్ద యిల్లు. ఐదెకరాల కొబ్బరి, మూడెకరాల వరి పిల్లాడు ఎక్కువ చదువుకోలేదు. కాబట్టి కట్నం అదీ ముఖ్యం కాదన్నారట."

"అయితే ఇంకేం! చేసేద్దాం. దాన్నిల్లా అత్తారింటికి పంపేసి మనం మన ఇళ్ళకెళ్ళిపోదాం."

"తూ ... తూ .. మంత్రం పెళ్ళి చేయించినా ఓ ముప్పై వేలయినా లేకపోతే పెళ్ళి కాదు. ఇల్లమ్మేద్దాం."

"నేను ఈ పెళ్ళి చేసుకోను" గట్టిగా ఏడుస్తూ అన్నాను.

"నోర్ముయ్! చేసుకోదుట పెళ్ళి. పెళ్ళి చేసుకోక ఏం చేస్తావ్!"

"దాన్ని అడగడం ఏవిటీ? ఇదిగో మధూ! ఈ పెళ్ళి చేసుకోవాలి. లేకపోతే ఛావు. అంతే కానీ, మా ఇళ్ళకి వస్తానని అనకు..." నాలిక్కరుచుకుని "పెళ్ళయ్యాకా, రా" అని అన్నాడు చిన్నన్నయ్య.

"నువ్వు చదువుకున్నావు. శంకరం చదువుకోలేదు. ఇదే నీ అభ్యంతరం అయినా ఈ పెళ్ళి జరుగుతుంది. జీవితం నీ చేతుల్లోనే ఉంది. సుఖం, దుఃఖం, అన్నీ కూడా ... నీ ఇష్టం. తెలివి ఉపయోగించుకో."

"దాని రాత ఎలా ఉంటే అలా జరుగుతుంది.

ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా

**ఇమేజ్ హాస్పటల్స్** అమీర్‌పేట్, హైదరాబాదు

(Recognised by CGHS & ESI)

అందిస్తోంది

**గుండె పరీక్ష** (Heart Check-Up) Rs.~~2395~~/- 999/-

**మాస్టర్ హెల్త్ చెకప్** Rs.~~2140~~/- 999/-

Note: Patient should come fasting along with old medical reports (if any)

| M R I Scan | C T Scan | Nuclear Scan | Mammography |
| --- | --- | --- | --- |
| Rs.~~6,000~~/- 2,950/- • Open type • No Claustrophobia | (Brain) Rs. ~~2,000~~/- 1,100/- | 20% Discount (Gamma Camera) • All Studies with Isotopes • Radio Iodine Therapy for Thyrotoxicosis | (Breast Cancer detection) Rs. ~~1,200~~/- 600/- |

ఈ పథకం 31.05.2003 తో ముగుస్తుంది. వివరాలకు సంప్రదించండి: 98481 71794





IMAGE HOSPITALS
SUPER-SPECIALITY CENTRE
Ameerpet, Hyderabad-500073, A.P., India.
Ph: 23750000/55519999 Fax: 040-23746616.

IMAGE HOSPITALS

ISO 9001-2000 Certified Hospital


www.imagehospitals.com e-mail: imagehospitals@rediffmail.com

Image Communications

## పాపం, పడిపోయింది!

*మాజీ మిస్ ఇండియా నేహాధూపియా. అజయ్ దేవగన్‌తో కలిసి 'కయామత్' చిత్రంలో చేస్తున్నది. ఓ పాట దృశ్యంలో స్విమ్మింగ్ పూల్ లోంచి బయటికి రావలసివుంది. రాగానే, హీరో కాస్త తోసినట్లు నటిస్తాడు. అది ఫోర్సెక్కువై. పాపం కాలు జారి వెనక్కు పడిపోయింది పెద్ద చప్పుడుతో. మెల్లగా సర్దుకుని పైకి లేచిన నేహ బురద నిండిన శరీరాన్ని చూసిన నటుడూ, దర్శకుడూ ఆపుకోలేక పెద్దగా నవ్వటం ప్రారంభించారు. ముక్కుతూ, మూలుగుతూ ఎలాగోలా బట్టలు మార్చుకోవటానికి వెళ్లింది నేహ. యూనిట్టంతా ఒకటే నవ్వులు!*

ఎన్.



ఈనకి సెలవు లేదు. ఓ వారంలో అన్నీ జరిగిపోతే మేం వెళ్ళిపోతాం. పిల్లల్ని వదిలి వచ్చాం. ఎన్నాళ్లుంటాం యిక్కడ?"

అందరూ కలిసి నాన్నగారి మాసికం లోపు నా పెళ్ళి శంకరంతో చేశారు. 'హమ్మయ్య' అనుకున్నారు. బాధ్యత తీరిపోయింది. కన్యాదాన ఫలం దక్కింది అని నా తోబుట్టువులూ, ఊళ్ళో వాళ్ళు కూడా అనుకున్నారు.

ఆ మార్నాడే అత్తగారింటి కొచ్చాను.

ప్రతీ మనిషికి స్వభావాన్ని బట్టి, తన సంస్కారాల్ని బట్టి, తన భార్యను గురించి, ఓ ఆశ, ఓ ఊహ, ఓ కల ఉంటుంది. కానీ, శంకరానికదేం లేదు. పేకాట అతని జీవితం. పొద్దున్నే బుచ్చాయమ్మగారింట్లోని మెస్‌లో ఇడ్లెన్లు తినేసి మధ్యాహ్నం ఒంటిగంటకి భోయినానికి వస్తాడు. వెళ్తాడు. రాత్రి ఆరు, ఏడు ప్రాంతాల్లో వస్తాడు. గుడి అరుగుల మీద, పొలం గట్ల మీద, పొలంలోని పాకల్లో ఎక్కడో అక్కడ పేకాడి, డబ్బు పోగొట్టుకుని ఆ కోపం ఇంట్లో నామీద చూపిస్తాడు. రోజుకి ఎన్ని వెధవల్ని, వెధప్పీనుగుల్ని చేస్తాడో లెక్కలేదు. పరాయి వాళ్ళున్నారనే, తిట్టేస్తాడు. మొదట్లో ఏడ్చేసేదాన్ని. ఆ తర్వాత ఆ అవమానాలు అవీ అలవాటయిపోయింది. అది వేరే విషయం.

చదువుకొనే రోజుల్లో ఎంత అభిమానం ఉండేది! ఎవరైనా ఏదైనా అంటే ఎంత పౌరుషం వచ్చేది! మీద పడి కరిచినంతగా చేసి దెబ్బ లాడేదాన్ని? ఏది ఆ అభిమానం? ఆ పౌరుషం ఏదీ? ఎందుకు పడుతున్నాను? ఎదిరించలేకపోతున్నానెందుకు? ఇదేం పెళ్ళి! ఇదేం జీవితం? ఇంతేనా?!

నా నిస్సహాయత్వం నా నోరు మూసేసింది. నా భయం నా పౌరుషాన్ని చంపేసింది. తల్లితండ్రి లేకపోవడంతో అభిమానం కూడా పోయింది. ఆర్థికస్వాతంత్ర్యం లేకపోవడం, తోబుట్టువులతో సంబంధాలు గాజుముక్కల్లా ఉండడం నా మొగుడికి నచ్చాయి. వెధవప్పీనుగ ఎక్కడికిపోతుంది! శంకరం ధీమా.

ఏదో కాపురం చేశాను. ఇద్దరు పిల్లలు పుట్టారు. మా అత్తగారే నాకు అమ్మగా మారిపోయారు. నన్ను నా పిల్లల్ని, మిగిలిన పిల్లల్తో బాటూ తన కొంగుకింద లాక్కున్నారు. ఆవిడొక్కరే చిన్న ఒయాసిస్సు నా జీవితానికి.

"అమ్మా! ఆకలి" కుదుపుతున్న పిల్లల్ని చూసి ఉలిక్కిపడ్డాను. కిటికీకి గాజు తలుపువేసి పిల్లల్ని కూచోపెట్టి అత్తగారి దగ్గరికెళ్ళాను."

"పిల్లలిద్దరూ ఆకలంటున్నారు..."

"పనస బుట్టలున్నాయి కదమ్మా! నన్నడగాలా! అమ్మలూ! ఆ కొట్టిక్కి బుట్టలు తీసి వీళ్ళిద్దరికి పెట్టు. అన్నయ్యలు మావయ్యలు తింటారేమో కనుక్కోండి. మాధవీ! కొబ్బరికాయి మామిడికాయి పచ్చడి, కొత్తావకాయి సీసాలున్నాయి అందరికీ అవి తీసి పెట్టెయ్యి."

"మజ్జిగ తెచ్చావామ్మా, మాధవీ?"

"తెచ్చాను బాబాయి."

"దాహం వేసేస్తుంది ఈ పనస బుట్టలు. ఓ గ్లాసుడు మజ్జిగియ్యి," మేం కూడా తినేసాం. ఎవరి బెర్తులు వాళ్ళకి సర్ది, నేను చిన్నాడి పక్కన సద్దుకున్నాను.

కిటికీలోంచి చల్లటిగాలి వీస్తోంది.

నేను అలాగే కళ్ళు మూసుకున్నాను. నిద్ర గగన కుసుమమే. శంకరం వెళ్ళిపోయాకా భవిష్యత్తు మీద భయం నిద్రని దూరం చేసింది. మనసు పొరల్ని విప్పుతోంది.

వైశాఖమాసం. పెరట్లో మొగ్గలుకోసి, ఓ స్టీలు గిన్నెలో నీళ్ళుపోసి అందులో వేశాను. మండువాలోని దక్షిణంవైపు పడిమీద కూచుని రెండుకాళ్ళు మండువాలోకి దింపాను. పక్కనున్న గంతలోంచి గాలివీస్తోంది.

నీళ్ళల్లోని మొగ్గలు చేపపిల్లల్లా వేళ్ళమధ్య జారిపోతూంటే అదోరకమైన ఆనందం అనుభవిస్తున్నాను.

"ఏం చెవుడా!" ఉలిక్కి పడ్డాను.

"ఎప్పుడొచ్చారు?" నాలుగు రోజులక్రితం కాకినాడ వెళ్ళాడు శంకరం.

"ఏం అంత మైమరుపు! మొగుడింటికొస్తే గమనించలేదంటే, రేపు ఏ దొంగాడొచ్చి ఇల్లు దోచేసినా అంతేకదా! మంచినీళ్ళు".

దుర్వాసులవారు, విశ్వామిత్రులవారు శంకరాన్ని తొందరగా ఆవహించేస్తారు.

మాల కడ్తున్న ఆనందం వీస్తున్న గాల్లోకి ఆవిరి అయ్యి కలిసిపోయింది. నిశ్శబ్దంగా లేచి మంచినీళ్ళందించాను.

గ్లాసందిస్తూ నా మొహంలోకి ఓసారి చూశారు.

"కాకినాట్నుంచి ఫ్రెష్ కాజాలు తెచ్చాను. రాత్రికి నాకు అట్టేపెట్టు." కళ్ళెగరేస్తూ వెళ్ళిపోయాడు. "మల్లెమాల కడ్తున్నట్టున్నావు. అదికూడా..."

ఆ శ్లేష అర్థం కానంత వెర్రిదాన్ని కాదు.

ఛీ! నా జీవితం ఎంత చీప్! ఒక్కరోజున కూడా మంచిగా, నవ్వుతూ మాట్లాడాడా? నా మనసులోకి తొంగిచూసాడా! నా ఆలోచనలు, అభిరుచులు, కోరికలు, ఊహలు తెలుసుకోడానికి ప్రయత్నించాడా? శుష్కజీవితం అంటే నాదే!

శంకరానికి రాత్రిళ్ళు మాత్రమే నేనందంగా కనపడ్తాను. మిగిలిన టైము, నేను వండిన కూరల్లోనో, పచ్చళ్ళల్లోనో, పిల్లల ఏడుపు మొహాల్లోనో నా దరిద్రపు మొహం కనపబడ్తుంది.

గృహిణిగా, భార్యగా, వంటామెగా, పిల్లల తల్లిగా మానసికంగా ఓడిపోయాను. అయినా జీవితం గడిపేస్తున్నాను.

ఒక్కోసారి అనిపిస్తుంది. నేనెందుకు చదువుకున్నాను? పరిశీలనగా శక్తి, ఆలోచించే శక్తి నాకెందుకుంది? అవేవీ లేకుండా ఉంటేనే బావుంటుంది. జీవితం అంటే! ఇలాగే ఉంటుందని సద్దుకుపోయేదాన్ని. అబద్ధపు జీవితం గడిపేస్తున్నాను. నాది దొంగనీతి. దొంగబతుకు. ముసుగు బతుకు. ఎప్పుడో కళ్ళు మూతలు పడ్డాయి.

కాశీలోని సత్రంలో దిగిన కొద్దిసేపటికే శంకరం వచ్చాడు. అంతా, అన్నీ మర్చిపోయారు. ఈ నాలుగునెల్లు ఎక్కడికెళ్ళావ్? పెళ్ళాం పిల్లల్ని వొదిలేసి వెళ్ళడానికా నువ్వు పెళ్ళి చేసుకున్నది? ఎందుకెళ్ళావ్! లాంటి ప్రశ్నలు ఎవరూ అడగలేదు. శంకరాన్ని చూడగానే అంతా ఏడ్చేశారు. శంకరం కూడా గంభీరంగా ఉండిపోయాడు. పెద్దకొడుకుగా తన బాధ్యత నెరవేర్చడానికి సంసిద్ధుడయ్యాడు.

ఇదే నేను, ఈ శంకరం మీద విసుగొచ్చి, ఏడ్చి,

బాధతో ఓ నాలుగునెల్లు వెళ్ళిపోతే... తిరిగి వస్తే.. వీళ్ళంతా ఇలాగే ఉంటారా? ఎక్కడికెళ్ళావ్! శరీరం పవిత్రంగానే ఉందా! శీల పరీక్ష పెట్టడం ఎలాగా! అనే ఆలోచనల్లో మునిగి ఉండరా!

నాతో మాట్లాడ్డానికి ప్రయత్నించాడు. కానీ. అవకాశం యివ్వలేదు. అన్ని కార్యక్రమాలు అయ్యాకా అలహాబాదులో రైలెక్కాము.

శంకరం నా ఎదురుగానే కూచున్నాడు.

"చాలా సన్నబడ్డావు"

వినపడనట్లు, నన్ను కానట్లు బయటికి చూస్తుండిపోయాను.

ఈ నాలుగు నెల్లు అందినంత అప్పుచేసి యిల్లు వదిలి వెళ్ళిన మనిషి ఇదా, ఇల్లాగా అడగటం! భర్తగా ఆయన స్పందన ఇంతేనా! నా గురించి మంచి మాటలేదా! ఎలా నడిపావు సంసారాన్ని? పిల్లల్ని, పెద్దల్ని ఎలా సమర్థించుకుంటూ వచ్చావ్? నన్నసహ్యించుకున్నావా! ఏ పరిస్థితిలో యిల్లు వదిలానో నువ్వు అర్థం చేసుకో" అని అంటే...

ఛ! ఏవిటీ మనిషి? ఏం మొగుడు!

ఈయనకోసం శ్రావణ మాసం నోములు, అట్లదదియలు, అన్నీ చేసానే! ఎందుకు చేసానా?

ఎక్కడికేనా ఓ నాలుగురోజులు ఈ మనిషి నుంచి ప్రస్తుతానికి వెళ్ళిపోతే బావుణ్ణు లేకపోతే యింటికెళ్ళాకా ఈయన పక్కన పడుక్కోవాలి! మూసిన రెప్పలక్రింద ఆయన మీద అసహ్యం ఉందో, అయిష్టం ఉందో, కోపం ఉందో తనకక్కర్లేదు. నా మనసు, నా భావాలు, నా ఆవేశం నా స్వాధీనంలోకి వచ్చేవరకు అయినా ఫర్వాలేదు. ఆడదానికి అత్తిల్లు, పుట్టిల్లు తప్పితే మరో యిల్లు రక్షణ నిచ్చేది ఏంవైనా ఉందా! నన్ను కొన్నిరోజులు ఎవరుంచుకుంటారు! అన్నయ్యల్లో, అక్కయ్యలదగ్గరకి...

తల్లితండ్రి ఉన్నప్పుడే అది పుట్టిల్లు. లేకపోతే అది పరాయిల్లే. శంకరం యింట్లోంచి వెళ్ళిపోయిన రెండురోజులకి దగ్గర్లో ఉన్న పెద్దన్నయ్య యిద్దరక్కయ్యలు వచ్చారు.

ఓ రెండు రోజులపాటు వాళ్ళ యిళ్ళకి తీసుకెళ్తారేమో నని అడిగాను.

"యిలా అంటున్నానని అనుక్కోకు. చిన్నప్పుడు అందరం ఒక్కచోట పెరిగినా పెద్దయ్యాకా, అందులో పెళ్ళయ్యాకా, ఎవరి జీవితాలు వాళ్ళవే. నాకు నా పిల్లలు, నా కుటుంబం ముఖ్యం. దీనికి స్వార్థం అని పేరు పెట్టకు. లోకం తీరు అనుక్కో. ఏదైనా నీ యిష్టం. అలా జాలిగా చూసి నన్ను కట్టెయ్యకు. ప్లీజ్ ... నా వీక్నెస్ నాకుంది. దాన్ని నువ్వర్థం చేసుకో. కష్టమో, నష్టమో, పెద్దకోడలుగా ఈ యింట్లో వాళ్ళకి నువ్వు, నీ పిల్లలకి వాళ్ళు దిక్కుగా, కలిసి ఉండిపోండి." యించుమించు యిదే అర్థం వచ్చేలా అక్కయ్యలు అని అయోమయంగా ఉన్న భవిష్యత్తులోకి నాదారి నాదే అన్నట్లు చెప్పారు. యింక యిప్పుడు శంకరం వచ్చాకా అస్సలు తీసుకెళ్ళే ప్రసక్తేలేదు.

ఇద్దరు పిల్లల్ని పైన బెర్తుమీద పడుకోబెట్టి కళ్ళు మూసుకున్నాను. శంకరం సిగరెట్టు తాగడం కోసం తలుపు దగ్గరికెళ్ళినట్టున్నాడు.

మా అత్తగారు ఆవిడ తమ్ముళ్ళు మాట్లాడుకుంటున్నారు.


"సరిగ్గా సమయానికొచ్చేసాడు. పెద్దకొడుకుగా వాడి ధర్మం వాడు చేసాడు. అన్నీ సవ్యంగా జరిగిపోయిందక్కా."

ధర్మం! ఏవిటో ధర్మం! పెళ్ళా పిల్లల్ని పట్టించుకోకపోవడం ధర్మామా! పేకాడేసి, అప్పుచేసేసి తీర్చలేని పరిస్థితి వస్తే ఇల్లు వదిలేయడం ధర్మమా! గుండులా ఉన్న తండ్రిని ఏడిపించేసి, ఆయన ఛావుకి కారణం అవడం ధర్మమా! ఒక్కమనిషి యింట్లో యింతమందిని ఏడిపించేసేంత హక్కుందా! లేపోతే అది ధర్మమేనా!

## మరో పర్ఫెక్షనిస్టా?

*ఈ పర్ఫెక్షన్ మేకప్‌కు సంబంధించింది. హృతిక్ రోశన్ మాటిమాటికీ తన ముఖాన్ని అద్దంలో చూసుకుంటుంటాట్ట. ఓ సారి అద్దం పగిలిపోతే చాలా సేపు బాధ పడ్డాట్ట. ఈ సంగతి అతనితో కలిసి పని చేసే జూనియర్ ఆర్టిస్టొకమ్మాయి చెప్పింది. కానీ 'మైఁ ప్రేమ్ దీవానీ హూఁ' చిత్రంలో ఓ దృశ్యానికి అద్దం చూసుకుంటున్న హృతిక్ రోశన్‌ను చూసి ఆమె నవ్వుకుందట. ఎందుకంటే. ఆ దృశ్యంలో హృతిక్ కళ్ళకు పట్టీలుంటాయి. అలాంటప్పుడు ముఖానికి మేకప్ ఎలాగుంటేనేం? అని. మరీ అంత పర్ఫెక్ట్ అయితే ఎలా దుగ్గూ? ('దుగ్గూ' హృతిక్ ముద్దు పేరు)*

ఎన్.



మరి నాకు! నా ధర్మం ఏవిటీ?

మౌనంగా, దేనిగురించి అడగకుండా జీవితం గడపడమేనా ధర్మం? పూజలు, నోములు, అభిషేకాలు, తద్దినం వంటలుచేస్తూ ధర్మపత్ని అనిపించుకోడమేనా ధర్మం!

ఏ అన్యాయం జరిగినా ప్రతిఘటించకపోడమేనా ధర్మం?

ఈ ధర్మాల మధ్య అభిమానం ఏనాడో చచ్చిపోయింది.

నాలా సగం సగం చదువుకున్న వాళ్ళకి నీతి, ధర్మాలు బంధాలు. నాలాటి ధైర్యం లేని వాళ్ళని సులువుగా నీతిపేరుతో, ధర్మం పేరుతో బంధించెయ్యొచ్చు.

'నేనీ మనిషితో ఉండను.' అని అనగలనా! అది ధర్మం అవుతుందా!

నా యిష్టం నేను వెళ్ళిపోతాను అని నేను అనగలిగితే ఈ యిల్లు వదిలెయ్యాల్సి ఉంటుంది. వదిలేసి ఎక్కడికి వెళ్తాను? ఎవరాదరిస్తారు? తోడబుట్టిన వాళ్ళ ఆదరిస్తారన్న నమ్మకం లేదు. బయటి ప్రపంచంలోకి ఒకసారి అడుగు పెట్టాకా నేను, నా పిల్లలు సురక్షితంగా ఉండగలమా! అదేదో సినిమాలో లాగా ఎక్కడికెళ్తే అక్కడ కుక్కలు చింపేస్తే ... హుఁ.. అతకన్నా అభిమానించే గౌరవించే ఆడపడుచులు, మరదులు, ఆదరించే అత్తగారు ఉన్న ఈ యిల్లే నయం. ఈ బానిస బతుకే నయం... పరిస్థితికి లొంగి పోతున్నాను. అది నా దౌర్భాగ్యం. డబ్బులేని, చదువు ఎక్కువలేని నాకు స్వతంత్రం ఏవిటీ?

ఉలిక్కిపడ్డాను. నే వెళ్ళిపోతే... ఇల్లెలా గడుస్తుంది? అమ్మ కన్నా ఎక్కువగా ఆదరించిన అత్తగార్ని ఈ కష్టసమయంలో వదిలేయడం ధర్మమేనా! భర్త పోయిన దుఃఖంలో ఉన్న ఆవిడకి తోడుండడం మానవత్వం కాదా! సుగరు బి.పి. రెండూ ఉన్న ఆవిడ కాశీలో రెండుసార్లు కళ్ళు తిరిగి పడిపోయారే, అలాంటిది ఆవిణ్ణి వదిలేయడం ధర్మం అనిపించుకుంటుందా! హుఁ... ఓ అత్తగారిగా కాకుండా, అమ్మలా నన్ను అన్ని సమయాల్లోనూ నన్ను ఆదుకున్న ఆవిడకి ఓ కూతురిలాగానే నేను ఆవిడ పక్కనుండాలి.

వీళ్ళ దగ్గరుండి డిగ్రీ పూర్తిచేసి ఏదో ఉద్యోగం చూసుకునే లోపు శంకరం మార్తాడు. ఇంటి బాధ్యత మనిషిని మార్చేస్తుంది. అంతవరకూ నేను మానసికంగా బాగా ఎదగాలి. ఆ తర్వాత ఆలోచిస్తాను శంకరాన్ని వదిలేయాలా, వద్దా, అని. ■